
## ప్రతి పంట రుణానికి తప్పనిసరిగా
# పంట బీమా చేయాలి



8 లో

ఎల్ నినో నేపథ్యంలో
ప్రత్యామ్నాయ పంటల సాగుపై
రైతులకు విస్తృత అవగాహన
కల్పించాలి
జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశాలు


# మనం



కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు



బుధవారం | 29 |జూలై | 2026 | పేజీలు: 12






# ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో
# ఏ ఒక్క రైతు నష్టపోకూడదు

12 లో

పీఎం ఫసల్ బీమా యోజన కింద 100 శాతం నమోదు చేయాలి
గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
వ్యవసాయ, పారిశ్రామిక, రిటైల్ రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు చొరవ చూపాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

పి.మీరాహుస్సేన్ ఖాన్

-విజయవాడ, మనంబ్యూరో






5 లో

## మహారాష్ట్ర లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధుల విజ్ఞాన యాత్ర

డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, కళావేదికను సందర్శించిన మేయర్, కార్పొరేటర్లు
ప్రాజెక్టు నిర్మాణ విశిష్టతను వివరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# మినీ ల్యాబ్‌లు మీ చెంతకే..




11 లో

విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి..
శాస్త్రీయ దృక్పథానికి సరైన ప్రోత్సాహం అందిస్తున్నాం
ప్రయోగాల ద్వారా నైపుణ్యాల సాధనకు సైన్స్ కిట్ల పంపిణీ
జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

# ఈనం భూముల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి భూ యజమానులకు న్యాయం చేయండి

### ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లిన కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం



**అమరావతి, జూలై 28:** మనం న్యూస్ః ఇన్నాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ, దశాబ్దాలుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ఇన్నాం భూముల సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి, రైతులకు, భూముల యజమానులకు శాశ్వత న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్య పరిష్కారానికి ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం పొందిన బిల్లును తీసుకువచ్చినప్పటికీ, 2019 ఎన్నికల ముంగిట ఉండటంతో ఆ బిల్లును చట్ట సవరణ రూపంలో శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేయడం సాధ్యం కాలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నెట్టెం రఘురాం గుర్తు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజకీయ కారణాలతో ఆ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసిందని వివరించారు. తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిన అనంతరం రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వం జి.ఓ. నెం.144ను జారీ చేసిందన్నారు. అయితే, ఇన్నాం భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించకపోవడంతో రైతులు, భూముల యజమానులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమై సమస్యను సమగ్రంగా పరిశీలించి, ఇన్నాం భూములను 22-ఏ నిషేధిత జాబితా నుంచి పూర్తిగా తొలగించి, భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేలా అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ వినతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో సమగ్రంగా పరిశీలించి, రైతులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నెట్టెం రఘురాం తెలిపారు.

# సెంట్రల్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు జామెంట్రీ బాక్సుల పంపిణీ


**జగ్గయ్యపేట జులై 28 మనం న్యూస్ః** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ నందనవనం మాజీ ప్రెసిడెంట్ చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్ కుమారుడు మణిదీప్ 29 వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని సెంట్రల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను జామెంట్రీ బాక్స్ లను పంపిణీ చేశారు. తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజలు చేశారు. అనంతరం సెంట్రల్ స్కూల్ బోర్డ్ డే స్కూల్ లో 100 మంది పిల్లలకు బుక్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్ . చిట్టిబాబు, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా గౌరవ సలహాదారులు మరియు పట్టణ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాసరావు, ఐ వి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి పెనుగొండ రామకృష్ణ, పట్టణ సెక్రెటరీ రాయపూడి రమేష్, పట్టణ గౌరవ అధ్యక్షులు గెల్లా నాగేశ్వరరావు, పొలిటికల్ కమిటీ సభ్యులు గల్లా పూర్ణ చంద్రరావు, వాసవి క్లబ్స్ గౌరవ సలహాదారులు, కొత్త పురుషోత్తం , జగ్గయ్యపేట పట్టణ ట్రెజరర్ కర్లపాటి కొండ, అదనపు కోశాధికారి కురివెళ్ల వాసుదేవరావు, ఐ వి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షురాలు వీరవల్లి పద్మా శ్రీనివాస్, పట్టణ కోశాధికారి వీరవల్లి ప్రమీలాకుమారి , స్కూల్ ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## సుందరీ కరణ పేర ఎన్టీఆర్ విగ్రహం తొలగింపుతో

# కళ కోల్పోయిన ఎన్టీఆర్ సర్కిల్





- **ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించకుండా సుందరీకరణ పనులు చేయలేరా అని ప్రశ్నిస్తున్న ఎన్టీఆర్ ,తెలుగుదేశం అభిమానులు**
- **మరల విగ్రహం ఏర్పాటుకు ఎంత కాలం పడుతుందో అంటూ ఆవేదన**

**జగ్గయ్యపేట జులై 28 మనం న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో, రోడ్డు విస్తరణ, సుందరీకరణ పనుల నేపథ్యంలో జగ్గయ్యపేట పాత మున్సిపల్ సెంటర్లో ఆ ప్రాంతానికి వన్నెతెచ్చేలా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగించటంపై తెలుగుదేశం నేతలు కార్యకర్తలు, అభిమానుల్లో ఆవేదన వ్యక్తం అవుతోంది. దాదాపు 25 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న మున్సిపాలిటీలో అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్న నెట్టెం రఘురాం హయాంలో పాత మున్సిపల్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహం ఏర్పాటు కోసం తెలుగుదేశం పార్టీ అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నా పట్టణ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు కోసం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందనే చెప్పవచ్చు. అప్పటి మున్సిపల్ చైర్మన్ గా ఉన్న హనుమంతు రత్నకుమారి సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహం పెడితే ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతుందంటూ విగ్రహం ఏర్పాటు చేసే దిమ్మెపై కొన్ని గంటల పాటు బైఠాయించి కాంగ్రెస్ కార్యకర్తలు నేతలతో కలిసి నిరసనను తెలియజేశారు. ప్రస్తుత శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, ప్రస్తుత జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను లు అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయం పలువురు గుర్తు చేసుకుంటున్నారు. కొన్ని నెలల పాటు ఎన్టీఆర్ విగ్రహం అదే స్థలంలో రోడ్డుపై పడుకోబెట్టి ఉండటం దానిపై విమర్శలు రావడం కూడా పలువురు గుర్తు చేసుకుంటున్నారు. విగ్రహం ఏర్పాటుకు అప్పుడు మంత్రిగా ఉన్న నెట్టెం రఘురాం విగ్రహం ఏర్పాటుకు ఎంత పట్టుదలగా వ్యూహాత్మకంగా వ్యవహరించవలసి వచ్చిందో పలువురు ఇప్పటికే చెప్తుంటారు. దాదాపు 25 సంవత్సరాలుగా జగ్గయ్యపేట పట్టణంలోని పాత మున్సిపల్ సెంటర్లో చూపరులకు ఆకర్షణీయంగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని సుందరీ కరణ పేర తొలగించటాన్ని పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు. సెంటర్లో భారీ వాహనాలు తిరగటం ఇబ్బందికరంగా ఉంటుందని రోడ్డు విస్తరణ చేయాలని ప్రతిపాదన, పాత మున్సిపల్ కార్యాలయం కూడా తీసివేయటంతో సెంటర్ ను సుందరీకరించి ఫౌంటెన్లు వంటి హంగుల మధ్య ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రస్తుత కౌన్సిల్ ప్రతిపాదించి ఎన్టీఆర్ విగ్రహాన్ని కొన్ని రోజుల క్రితం తొలగించారు. సెంటర్కు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకర్షించేలా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం స్థలంలో ఖాళీ ప్రదేశం కనిపిస్తుండటంతో ఆ ప్రదేశాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ విగ్రహం లేకపోవటాన్ని వేలితి గా భావిస్తున్నారు. మరికొందరైతే విగ్రహం తొలగించకుండా సుందరీకరణ పనులు చేయలేరా అని ప్రశ్నిస్తూన్నారు. నెహ్రూ సర్కిల్లో ఫౌంటెన్లు పార్కు ఏర్పాటు చేస్తామని ఆ పనులు అస్తోబిస్తు గా చేశారని, మరి ఎన్టీఆర్ సర్కిల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయటానికి ఎన్ని నెలలు పడుతుంది అని ప్రశ్నిస్తున్నారు. త్వరితగతిన అన్ని హంగులతో సుందరి కరంగా సర్కిల్ తీర్చిదిద్ది ఎన్టీఆర్ విగ్రహాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని తెలుగుదేశం కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు కోరుతున్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాల ను అందించిన అమర్ సేవ ఫౌండేషన్

### బిజెపి నేతల చేతుల మీదగా ప్రధాని చిత్రపటాల పంపిణీ



**జగ్గయ్యపేట, జూలై 28:** మనం న్యూస్ః జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలు ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో అమర్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామ్ సింగ్ మరియు బిజెపి నాయకులు జగ్గయ్యపేట ఎమ్మార్వో కార్యాలయం, సీఐ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సింగ్ మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధి, సుపరిపాలన, ప్రజా సంక్షేమం, జాతీయ సమైక్యత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు విచ్చేసే ప్రజలకు దేశ నాయకత్వం, జాతీయ విలువలు గుర్తుండేలా ఈ చిత్రపటాలను అందజేస్తున్నట్లు తెలిపారు. అమర్ సేవా ఫౌండేషన్ రాజకీయాలకు అతీతంగా సమాజ సేవ, జాతీయ చైతన్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ప్రజలకు సేవలందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు యంపోగు రాజా, యన్ టి ఆర్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మన్నె మాధవి, పట్టణ ప్రధాన కార్యదర్శులు వల్లపునేని కంభాల గోపి, పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు తోట గోపి, పట్టణ ఆర్.టి.ఐ. సెల్ కన్వీనర్ నాగేంద్ర కుమార్, జె టివి అధినేత కరిసె మధు, సిద్దు ఫోటో స్టూడియో యజమాని సిద్దు, నరేంద్ర, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు మరియు పలువురు సామాజిక సేవకులు పాల్గొన్నారు.

# ప్యాడ్ మార్చాల్సిన సమయాన్ని తెలిపే సాంకేతికతతో స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ఎల్




గాంధీనగర్ జూలై 28 మనం న్యూస్: మహిళలు నెలసరి సమయంలో ఎదుర్కొనే లీకేజీ భయం, ప్యాడ్ ఎప్పుడు మార్చాలనే ఆందోళనకు పరిష్కారంగా ప్రముఖ రుతుస్రావ పరిశుభ్రత ఉత్పత్తుల సంస్థ స్టేఫ్రీ తన మెరుగుపరిచిన స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ఎల్ శానిటరీ ప్యాడ్ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఒత్తిడి లేని భరోసా.. రెట్టింపు రక్షణ అనే నినాదంతో ప్రారంభించిన ఈ ప్రచార కార్యక్రమంలో సినీ నటి కియారా అద్వానీ పాల్గొన్నారు. కొత్త స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ఎల్లో రెట్టింపు లీకేజీ నిరోధక సాంకేతికతతో పాటు, ప్యాడ్ మార్చాల్సిన సమయాన్ని సూచించే హెచ్చరిక వ్యవస్థను తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చారు. లోపలి పొర రక్తాన్ని సురక్షితంగా నిల్వ ఉంచగా, బయటి పొర ఎరుపు రంగులోకి మారడం ప్రారంభమైనప్పుడు ప్యాడ్ మార్చాల్సిన సమయం ఆసన్నమైందని వినియోగదారుకు తెలియజేస్తుంది. దీంతో మహిళలకు 12 గంటల వరకు మెరుగైన రక్షణ, సౌకర్యం లభిస్తుందని సంస్థ తెలిపింది. స్టేఫ్రీ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ సుప్రియా శ్రీనివాస్ మాట్లాడుతూ, నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని తగ్గించి, రోజువారీ పనులను మరింత ఆత్మవిశ్వాసంతో కొనసాగించేందుకు ఈ ఉత్పత్తిని రూపొందించినట్లు తెలిపారు. సంస్థ పరిశోధనల ప్రకారం, ఈ ఉత్పత్తిని ఉపయోగించిన మహిళల్లో అందరూ దీనిపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. కెన్వ్యూ మహిళల ఆరోగ్య పరిశోధన విభాగాధిపతి డాక్టర్ దిలీప్ త్రిపాఠి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించడం ద్వారా మహిళలకు మరింత సౌకర్యవంతమైన రుతుస్రావ అనుభవాన్ని అందించడమే లక్ష్యమన్నారు. కొత్త స్టేఫ్రీ సెక్యూర్ ఎక్స్ఎల్ ప్రస్తుతం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాలు, ఆన్లైన్ విక్రయ వేదికలు, తక్షణ సరఫరా వేదికల్లో అందుబాటులో ఉందని సంస్థ వెల్లడించింది.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది

- నందిగామ మండలంలోని అడవిరావులపాడు, తక్కెళ్లపాడు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం
- అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్,ఐ.కే. శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ), వ్యవసాయ అధికారి జి. నాగేశ్వరరావు.



నందిగామ,జులై28(మనం న్యూస్)ః నందిగామ మండలంలోని అడవిరావులపాడు, తక్కెళ్లపాడు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు రైతులతో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగు, వాటి యాజమాన్య పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రధానమంత్రి పంటల బీమా పథకం ప్రయోజనాలు, పంటల బీమా ద్వారా రైతులకు కలిగే రక్షణ గురించి వివరించి, అర్హులైన రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ఏపీఏఐఎంఎస్ అప్లికేషన్ ద్వారా మాత్రమే ఎరువుల పంపిణీ జరుగుతోందని రైతులకు తెలియజేశారు. మండల హార్టికల్చర్ అధికారి వర్ధిని మిరప నారుమడిలో తీసుకోవాల్సిన యాజమాన్య చర్యలు, వ్యాధులు, పురుగుల నివారణ మరియు నాణ్యమైన నారు తయారీపై రైతులకు విలువైన సూచనలు అందించారు. కార్యక్రమం అనంతరం అధికారులు రైతులతో కలిసి పొలాలను సందర్శించి పత్తి పంటలను పరిశీలించి, పంట పరిస్థితులను అంచనా వేసి అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా. రవి కిషోర్, డా. శివప్రసాద్, అడవిరావులపాడు వెటర్నరీ డాక్టర్,మండల వ్యవసాయ అధికారి జి. నాగేశ్వరరావు, మండల హార్టికల్చర్ అధికారి వర్ధిని, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్లు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# నందిగామ నియోజకవర్గ బీజేపీ ఆధ్వర్యంలో బిఎల్ఏ-2 కార్యకర్తలకు ఎస్ఐఆర్ రెండవ దశ అవగాహన సదస్సు



నందిగామ,జులై28(మనం న్యూస్)ః నందిగామ నియోజకవర్గ బిఎల్ఏ-1 పోసాని గురునాథం అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు నందిగామలో నియోజకవర్గ బిఎల్ఏ-2 కార్యకర్తల కోసం శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఎస్ఐఆర్ కోస్తా జోనల్ ఇన్చార్జ్ మేకల హనుమంతరావు, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మరియు జిల్లా ఇన్చార్జ్ తాతాజీ హాజరయ్యారు. రాబోయే ఆగస్టు నెలలో చేపట్టాల్సిన బాధ్యతల గురించి, ముఖ్యంగా ఎస్ఐఆర్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా ఫారమ్ 6, 7 మరియు 8 ల వినియోగంపై నాయకులు బిఎల్ఏ-2 కార్యకర్తలకు సమగ్రమైన దిశానిర్దేశం చేశారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్పష్టమైన, కచ్చితమైన మరియు లోపాలు లేని ఓటర్ల జాబితాను రూపొందించడమేనని వక్తలు చెప్పారు. ఓటర్ల వివరాల సరిచూత (వెరిఫికేషన్) ప్రక్రియలో బిఎల్ఏ-2 కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమయ్యే క్రమంలో బూత్ స్థాయిలో బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోరుగండి నరసింహారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జి. శివకృష్ణరెడ్డి, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి తోర్లికొండ సీతారామయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి, నాయకులు రమాదేవి, మునగంటి కామేశ్వరరావు, రమేష్, బాలకృష్ణ, మహేష్, జక్కన్న, వెంకటరావు , కేదార్నాథ్ శర్మ , జైపాల్, రోజా, తదితర పార్టీ నాయకులు మరియు బిఎల్ఏ-2 కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ వాణిజ్యంపై కఠిన చర్యలకు ఈయూ-ఆసియాన్ వ్యాపార మండలి పిలుపు

గాంధీనగర్ జూలై 28 మనం న్యూస్: అక్రమ వాణిజ్యాన్ని అరికట్టేందుకు మరింత పటిష్టమైన, సమన్వయంతో కూడిన చర్యలు తీసుకోవాలని ఈయూ-ఆసియాన్ వ్యాపార మండలి పిలుపునిచ్చింది. ఫిలిప్పీన్స్ 2026 ఆసియాన్ అధ్యక్ష పదవిని దృష్టిలో ఉంచుకుని విడుదల చేసిన తాజా నివేదికలో, అక్రమ వాణిజ్యం ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ ఆదాయాలు, వినియోగదారుల భద్రత, సప్లయ్ చైన్ స్థిరత్వానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో భారతదేశం తన వ్యూహాత్మక భౌగోళిక స్థానం, సమర్థవంతమైన అమలు వ్యవస్థ, రిస్క్-ఆధారిత వాణిజ్య విధానాల కారణంగా ఆసియాన్కు కీలక చర్చా భాగస్వామిగా నిలవగలదని నివేదిక స్పష్టం చేసింది. నిఘా సమాచార మార్పిడి, ఉమ్మడి కార్యాచరణ, డిజిటల్ సాధనాల వినియోగం, ప్రీ-ఎక్స్పోర్ట్ హామీ వ్యవస్థలు, సప్లయ్ చైన్ పర్యవేక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం వంటి ఐదు కీలక సిఫార్సులను నివేదిక ప్రతిపాదించింది. అక్రమ వ్యాపారాన్ని ఎదుర్కోవడంలో ప్రాంతీయ సహకారాన్ని మరింత విస్తరించాలని సూచించింది. ఫిలిప్ మోరిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్ కర్ మాట్లాడుతూ, అక్రమ పొగాకు వ్యాపారాన్ని అరికట్టేందుకు విశ్వసనీయ డేటా, మార్కెట్ ఇంటెలిజెన్స్, ట్రాక్ అండ్ ట్రేస్ వ్యవస్థలు కీలకమని పేర్కొన్నారు. ఈయూ-ఆసియాన్ వ్యాపార మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిస్ హంఫ్రీ మాట్లాడుతూ, అక్రమ వ్యాపారం వల్ల ఆర్థిక నష్టంతో పాటు ఆరోగ్యం, భద్రత, పర్యావరణం, వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన ప్రమాదాలు పెరుగుతున్నాయని, వీటిని సమష్టి చర్యల ద్వారానే సమర్థవంతంగా ఎదుర్కోగలమని తెలిపారు.

# 30 జీబీ డేటాతో 'వి' కొత్త ఎంటర్టైన్మెంట్ ప్యాక్

గాంధీనగర్ జూలై 28 మనం న్యూస్: ప్రముఖ టెలికాం సంస్థ వోడాఫోన్ ఐడియా (వి) తన కంటెంట్ సమీకరణ వేదిక వి మూవీస్ అండ్ టీవీ ద్వారా వినియోగదారుల కోసం కొత్త విలువ ఆధారిత ప్రీపెయిడ్ ఎంటర్టైన్మెంట్ ప్యాక్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కేవలం రూ.200తో లభించే ఈ ప్యాక్కు 28 రోజుల కాలపరిమితి ఉండగా, 20 ప్రముఖ ఓటీటీ వేదికలు, 200కుపైగా ప్రత్యక్ష టీవీ ఛానెళ్లు, 30 జీబీ హైస్పీడ్ డేటాతో పాటు అపరిమిత 5జీ డేటా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ ప్యాక్ ద్వారా జియోహాట్స్టార్, సోనీలివ్, జీ5, లయన్స్గేట్ ప్లే, షెమారూమీ, మనోరమా మ్యాక్స్, ఫ్యాన్కోడ్, ఓటీటీప్లే లైవ్, యప్టీవీ, టైమ్స్ప్లే తదితర ప్రముఖ డిజిటల్ వినోద వేదికల కంటెంట్ను ఒకే సబ్స్క్రిప్షన్తో వీక్షించవచ్చు. మొత్తం 16 భారతీయ భాషల్లో జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ చిత్రాలు, వెబ్ సిరీస్లు, టెలివిజన్ కార్యక్రమాలు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా, ఈ ప్యాక్ను నాలుగు పరికరాల్లో ఉపయోగించుకునే అవకాశం ఉండగా, సోనీలివ్ మినహా మిగిలిన ప్రధాన ఓటీటీ వేదికల్లో ఒకేసారి రెండు తెరలపై కంటెంట్ను వీక్షించే సదుపాయం కల్పించారు. వేర్వేరు ఓటీటీలకు విడివిడిగా చందాలు చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఒకే రీఛార్జ్తో సమగ్ర డిజిటల్ వినోదాన్ని తక్కువ ధరలో అందించడమే ఈ ప్యాక్ లక్ష్యమని సంస్థ తెలిపింది. ఈ కొత్త రూ.200 వి మూవీస్ అండ్ టీవీ ప్యాక్ను వి యాప్ తో పాటు ఇతర రీఛార్జ్ కేంద్రాల ద్వారా వినియోగదారులు సులభంగా పొందవచ్చని పేర్కొంది.

# క్రాంతి కుమార్ కేసులో నిందితులను అరెస్టు చేయాలి

- మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి. చంద్రకుమార్కు దళిత బహుజన సంఘాల వినతి

గాంధీనగర్ జూలై 28 మనం న్యూస్ః కృష్ణలంక పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.87/2026లో నమోదైన పేరుపోగు క్రాంతి కుమార్ బలవన్మరణం కేసులో వర్తించే అన్ని భారతీయ న్యాయ సంహిత, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని సెక్షన్లను చేర్చి, నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ప్రజాసంఘాల ప్రతినిధులు, బాధిత కుటుంబ సభ్యులు, క్రాంతి కుమార్ తండ్రి పేరుపోగు వెంకటేశ్వరరావు మాజీ హైకోర్టు న్యాయమూర్తి బి. చంద్రకుమార్కు వినతిపత్రం సమర్పించారు. క్రాంతి కుమార్ పోలీసు వేధింపులు, కులవివక్ష, అవమానాల కారణంగానే ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే నమోదైన సెక్షన్లతో పాటు కేసుకు సంబంధించిన ఇతర వర్తించే భారతీయ న్యాయ సంహిత, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని నిబంధనలను కూడా చేర్చాలని కోరారు. అలాగే కేసులో బాధ్యులైన సీఐ నాగరాజుతో పాటు ఇతర నిందితులను వెంటనే అరెస్టు చేసి, నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించి త్వరితగతిన అభియోగ పత్రం దాఖలు చేయాలని, బాధిత కుటుంబానికి చట్టప్రకారం ఆర్థిక సహాయం, ఉద్యోగం, రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



## డి డి ఓ స్వర్ణలతను మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిప్యూటీ ఎంపీ డీవో సుబ్బారావు



**పామర్రు, జులై 28 (మనం న్యూస్ ):** ఇటీవలే డివిజనల్ డెవలప్మెంట్ ( డి డి ఓ )అధికారిణి గా బాధ్యతలు స్వీకరించిన టి. స్వర్ణలతను పామర్రు మండల జి ఎస్ డబ్ల్యు ఓ డిప్యూటీ ఎంపీడీవో బొమ్మసాని సుబ్బారావు మంగళవారం ఉయ్యూరు ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా డి డి ఓ స్వర్ణలత మాట్లాడుతూ, స్వర్ణగ్రామా,మరియు స్వర్ణవార్డు సచివాలయాలపై నిరంతర పర్యవేక్షణ, గ్రామీణాభివృద్ధి పథకాల అమలు, మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో డిప్యూటీ ఎంపీడీవోలు సేవలందించాలని ఆదేశించారు. అవసరం మేరకు సంబంధిత సిబ్బందితో సమావేశమై సమీక్షలు నిర్వహిస్తు ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి డిప్యూటీ ఎంపీడి వోల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. మండల పరిధిలోని అన్ని సచివాలయ ఉద్యోగుల హాజరు, పనితీరు మరియు ప్రజలకు అందుతున్న సేవలపై నిరంతరం నివేదికలు రూపొందిచాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వచ్చే సమస్యలను మరియు అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సిబ్బంది చేత అవేర్ యాప్ ను క్రమం తప్పకుండా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు స్వర్ణ గ్రామం వార్డు కార్యాలయాల డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మారుతి న్యూ బ్రెజా కార్ ను ప్రారంభించిన పారిశ్రామిక వేత్త పుట్టగుంట సతీష్ కుమార్



**హనుమాన్ జంక్షన్: జూలై 28 ( మనం న్యూస్ ):** మోటార్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొంది మారుతి ఒక బ్రాండ్ ఏర్పాటు చేసుకుందని ప్రముఖ పారిశ్రామికవేత్త లయన్ పుట్టగుంట సతీష్ కుమార్ అన్నారు.హనుమాన్ జంక్షన్ సంతోష్ ఆటో మోటార్స్ లో మంగళవారం మారుతి న్యూ బ్రెజా కార్ ను డాక్టర్ పుట్టగుంట ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. కేక్ కట్ చేశారు. కొనుగోలుదారుడు క్రిష్టవరపు జయంత్ కు తాళం అందజేశారు.ఈ సందర్భంగా సుందరంఫైనాన్స్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ జి కృష్ణ మూర్తి పుట్టగుంట ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యనమదల రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ జాలిపర్తి నరేంద్ర కుమార్, శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ ఏ వెంకటేష్, యూకో బ్యాంక్ మేనేజర్ బాల, ఏ ఎస్ ఎం, బి నాగరాజు,, చల్లా ప్రకాష్, వి. రాజు, ఎన్. సాయి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిక వ్యాఖ్యలపై బీజేపీ ఎస్సీ మోర్చా విమర్శలు మాటలకే కాదు

**ఆచరణలోనూ సమరసత చూపాలని సూచన**



**విజయవాడ తూర్పు, జూలై 28 (మనం న్యూస్):** సినీ నటి జ్యోతిక ఇటీవల చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్ స్పందించారు. సామాజిక సమరసత, సామాజిక స్పృహతో పిల్లలను పెంచుతానని జ్యోతిక చెప్పడం స్వాగతించదగ్గ విషయమేనని, అయితే అలాంటి విలువలను మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ చూపించాలని సూచించారు .ఇటీవల జంతర్మంతర్లో జరిగిన ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ అభిజిత్ దీప్కే వంటి వ్యక్తులను ఆదర్శంగా పేర్కొన్న జ్యోతిక, నిజంగా సామాజిక సమరసతకు కట్టుబడి ఉంటే తన కుమార్తెలకు అలాంటి వ్యక్తులతో వివాహం జరిపించాలని వ్యాఖ్యానించారు. అలా చేస్తేనే ఆమె చెప్పే సమానత్వ భావనకు నిజమైన అర్థం వస్తుందని అన్నారు.సమాజంపై ప్రభావం చూపగల సినీ ప్రముఖులు ఏ అంశంపై స్పందించినా బాధ్యతతో వ్యవహరించాలని పనతల సురేష్ సూచించారు. ప్రజలకు ఆదర్శంగా నిలిచే వ్యక్తులు సామాజిక ప్రయోజనాలకు ఉపయోగపడే అంశాలపైనే మాట్లాడాలని, వివాదాస్పద ఉద్యమాలకు మద్దతు తెలిపే ముందు పూర్తి అవగాహనతో వ్యవహరించాలని పేర్కొన్నారు.సంఘ విద్రోహ శక్తులు చొరబడినట్లు ఆరోపణలు ఉన్న ఉద్యమాలను సమర్థించడం సమంజసం కాదని ఆయన విమర్శించారు. సమాజంలో సమరసత, బాధ్యత, పారదర్శకత పెంపొందించే విధంగా ప్రముఖులు వ్యవహరించాలని కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వుల్లూరి గంగాధర్, జోనల్ ఇన్చార్జి మేకల లక్ష్మణ్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సర్వశుద్ధి రాజు పాల్గొన్నారు.

## లోకేష్ రాజీనామా చేయాలంటూ వైఎస్సార్సీపీ నిరసన

**డీఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్, స్పోర్ట్స్ కోటా అక్రమాలపై ర్యాలీ**

**విజయవాడ, సెంట్రల్ జూలై 28 (మనం న్యూస్):** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సాంబమూర్తి రోడ్డులోని వేముల కుర్మయ్య విగ్రహం నుంచి గాంధీనగర్ ధర్నాచౌక్ వరకు చేపట్టిన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, మెగా డీఎస్సీ, స్పోరట్స్ కోటా నియామకాలు, వైద్య సీట్ల కేటాయింపులో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. అర్హత లేని వారికి ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు అన్యాయం చేశారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేక అధికారుల వెనుక దాక్కుంటోందని ఆరోపిస్తూ, నైతిక బాధ్యత వహించి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెగా డీఎస్సీ పేరుతో ప్రభుత్వం 'దగా డీఎస్సీ' నిర్వహించిందని విమర్శించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధారాలతో లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. లోకేష్ రాజీనామా చేసే వరకు యువత, విద్యార్థుల పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలైన నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ అమలులో విఫలమైందని విమర్శించారు. డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, బాధ్యత వహించి మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, స్వామిదాసు, తన్నీరు నాగేశ్వరరావు, సర్నాల తిరుపతిరావు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటింటికి తెలుగుదేశం ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలి




**బొండా ఉమా**

**విజయవాడ, సెంట్రల్ జూలై 28 (మనం న్యూస్):** ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా విజయవంతం చేసి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చాలని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సింగ్నగర్లోని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 63వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల వంటి అంశాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు.సూపర్ సిక్స్ హామీల అమలు, అర్హులైన కుటుంబాలకు అందుతున్న సంక్షేమ ప్రయోజనాలను ప్రజలకు వివరించి ప్రభుత్వంపై మరింత అవగాహన కల్పించాలని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో గత రెండేళ్లుగా చేపట్టిన రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, విద్యా-వైద్య రంగాల అభివృద్ధి, ప్రజలకు అందించిన ఆర్థిక సహాయం, నియోజకవర్గానికి తీసుకొచ్చిన నిధులు, కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు తెలిపే సమస్యలను ఓర్పుగా విని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అదేవిధంగా క్యూఆర్ యాప్లో ప్రతి ఇంటి సందర్శన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి వివరాలను నమోదు చేయడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేసే సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని బొండా ఉమా పేర్కొన్నారు. సమావేశంలో 63వ డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీను, ఇంచార్జ్ మోత్కూరి కాసిం, లబ్బా దుర్గా, పైడి శ్రీను, మోదుగుల గణేష్, బెజ్జం జైపాల్, ఎస్కే అన్వర్, బాజీతో పాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధుల విజ్ఞాన యాత్ర



**▶▶ డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, కళావేదికను సందర్శించిన మేయర్, కార్పొరేటర్లు**

**▶▶ ప్రాజెక్టు నిర్మాణ విశిష్టతను వివరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూలై,28,(మనం ప్రతినిధి):** మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన మేయర్ బాలచంద్ర కంబుల్, కార్పొరేటర్లు, అధికారుల బృందం మంగళవారం విజయవాడలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ కళావేదికను విజ్ఞాన యాత్రలో భాగంగా సందర్శించింది. ఈ సందర్భంగా బందర్ రోడ్-ఎంజీ రోడ్ కూడలిలోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 210 అడుగుల విగ్రహాన్ని సందర్శించిన ప్రతినిధి బృందం, అక్కడి అత్యాధునిక సౌకర్యాలను పరిశీలించింది. ఎక్స్పీరియన్స్ థియేటర్, సుందరమైన గ్రీనరీ, బ్యూటిఫికేషన్, ఫౌంటెన్లు, డాక్టర్ అంబేద్కర్ జీవిత విశేషాలను ప్రతిబింబించే మ్యూరల్ ఆర్ట్స్, సెమినార్ హాల్, డిజిటల్ ప్రదర్శనలు, ఆయన జీవిత చరిత్రను వివరిస్తున్న ప్రత్యేక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. విగ్రహ నిర్మాణంలో వినియోగించిన సాంకేతికతకు సంబంధించిన వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్ కళావేదికను సందర్శించిన బృందం గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఆధునిక సదుపాయాలు, కళా ప్రదర్శనలు, నిర్మాణ వైశిష్ట్యాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అంబేద్కర్ స్మృతి వనం, కళావేదిక నిర్మాణ విశిష్టత, సాంకేతిక అంశాలు, ప్రజలకు అందిస్తున్న సాంస్కృతిక, విద్యా ప్రయోజనాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ, విజయవాడ నగరం ఆధునిక అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. దేశంలోని అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అంబేద్కర్ స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అలాగే ఇటీవల నిర్మించిన అంబేద్కర్ కళావేదికలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, చరిత్ర, కళాత్మక వైభవాన్ని ప్రతిబింబించే విశిష్ట ప్రదర్శనలు ఏర్పాటు చేశామని వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషన్ అనంతరం లాతూర్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బాలచంద్ర కంబుల్ మాట్లాడుతూ, తమకు విజయవాడలో లభించిన ఆతిథ్యం అమూల్యమైనదని పేర్కొన్నారు. అంబేద్కర్ స్మృతి వనం, అంబేద్కర్ కళావేదిక అత్యంత సాంకేతిక ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో లాతూర్లో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేపట్టే సమయంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశను ప్రత్యేకంగా ఆహ్వానించి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ.. లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్ల బృందానికి అంబేద్కర్ విగ్రహ ప్రతిరూపాన్ని జ్ఞాపికగా అందజేశారు. మరో జ్ఞాపికను లాతూర్ మున్సిపల్ కమిషనర్కు అందజేయాలని బృందానికి అందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.శ్రీధర్, ఇన్చార్జి జిల్లా అగ్నిమాపక అధికారి నరేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె బాబ్జి, డి జడ్ యం జి.జ్యోతి, డి జడ్ యం ఎలక్ట్రికల్ యం. దొరబాబు, మేనేజర్ టెక్నికల్ ఇస్మాయిల్ బేజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీం, కల్చరల్ డిపార్ట్మెంట్ మేనేజర్ యం సుమన్, కేపీసీ డైరెక్టర్ వాసు, శిల్పి ప్రసాద్, లాతూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ విజయ్కుమార్, స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.






## ఉదయభాను జన్మదిన ఆటో పోస్టర్ ను ఆవిష్కరించిన విమలభాను



**జగ్గయ్యపేట జూలై 28 మనంన్యూస్:** సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలకు సంబంధించిన ఆటో పోస్టర్ ను సామినేని ఉదయభాను సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని విజయవాడకు చెందిన జనసేన పార్టీ నాయకులు పేటేటి నాంచారయ్య ఏర్పాటుచేసిన ఆటో పోస్టర్ ను మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని సామినేని ఉదయభాను స్వగృహం నందు సామినేని ఉదయభాను సతీమణి విమలభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను ఆవిష్కరించారు. ఆగస్టు రెండవ తేదీన సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సామినేని రాము, నేతలు కొమ్మవరపు భాను, కటారి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వర్షముతో గాలి పీల్చుకున్న రైతులు

**వీరులపాడు జులై 28 మనం న్యూస్:** వీరులపాడు మండలం లో గత నెలరోజులనుంచి వర్షం కోసం పడిగాపులు కాస్తున్న రైతులకు సోమవారం రోజున రాత్రినా పడిన తెలకపాటి వర్షం కి గాలిపిల్చుకున్నారు...కానీ ఇప్పటికే పత్తి, మొక్కజొన్న, పెసర 80% ఎండిపోయినాయి, కావున గవర్నమెంట్ వీరులపాడు మండలంను కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వం రైతులని ఆదు కోవాలని కోరుచున్నారు, అదే విధంగా గత 15 రోజులగా పి. యమ్. ఫసల్ బీమా నమోదు కొరకు డిజిటల్ సేవ ల చుట్టూ తిరుగుతున్నారు... ఇప్పటికైనా వీరులపాడు మండలం ని కరువు గా ప్రకటించి రైతులని ఆదుకోవాలి అని రైతులు కోరుచున్నారు.

# సమగ్ర అభివృద్ధి, ఎన్టీఆర్ జిల్లా ప్రగతి, పార్టీ బలోపేతంపై జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం

**▶▶ ఎంపీ కేసినేని చిన్ని ఆధ్వర్యంలో జిల్లా మంత్రి సత్య కుమార్ జిల్లా ఎమ్మెల్యేలతో సమీక్ష**

**▶▶ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నివాసంలో సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ దంపతులు**





**జగ్గయ్యపేట జూలై 28: మనం న్యూస్ :** విజయవాడ నగర సమగ్ర అభివృద్ధి, ఎన్టీఆర్ జిల్లా సమగ్ర ప్రగతి, తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కీలక సమీక్ష సమావేశం మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించారు.ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఢిల్లీలోని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , వారి సతీమణి శ్రీదేవి (అమ్మాజీ ) పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ , మైలవరం శాసనసభ్యులు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ , నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య , ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు , పార్టీ సీనియర్ నాయకులు బుద్ధా వెంకన్న తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవడం, స్థానిక సమస్యలను వేగంగా పరిష్కరించడం, పార్టీ శ్రేణులతో నిరంతరం అనుసంధానం కొనసాగించడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.అదేవిధంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు సంస్థాగతంగా మరింత ప్రాధాన్యత కల్పించడం, ప్రజలతో నిరంతర సంబంధాలను కొనసాగిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేసినేని శివనాథ్ ఎమ్మెల్యే రాజగోపాల్ దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు.

## మాజీ సర్పంచ్ మార్తి రాములు మృతి ,నివాళులర్పించిన సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట: జూలై 28 మనం న్యూస్: బలుసుపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మార్తి రాములు మృతికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సంతాపం తెలిపారు. వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల తో నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు జనసేన నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## నగరవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ఆకస్మిక ప్రత్యేక తనిఖీలు

- ప్లాస్టిక్ విషయంలో నిబంధనలు అతిక్రమిసే కఠిన చర్యలు
- చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జి డాక్టర్ గోపాల్ నాయక్



**విజయవాడ,జూలై, 28,(మనం న్యూస్):** నగరవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జి డాక్టర్ గోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో ఆకస్మిక ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. సర్కిల్ కి 18, మొత్తం 48 ప్రత్యేక బందాలను



ఏర్పాటు చేసి మార్కెట్లు, హోల్సేల్ దుకాణాలు, రిటైల్ షాపులు, సూపర్ మార్కెట్లు, వాణిజ్య సంస్థలు తదితర ప్రాంతాల్లో విస్తతంగా తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో మొత్తం 640.9 కేజీలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై రూ 5,56,350 విధించినట్లు వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను విక్రయించడం, నిల్వ చేయడం లేదా వినియోగించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు అవసరమైతే ట్రేడ్ లైసెన్సులు కూడా రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తాయని, డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోవడానికి, భూకాలుష్యం పెరగడానికి ప్రధాన కారణమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వ్యాపారులు, ప్రజలు గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు, పేపర్ కవర్లు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. నగరాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇటువంటి ఆకస్మిక ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మూడు సర్కిళ్లకు చెందిన శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు మరియు పారిశుద్ధ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## భావి వైద్యుల్లో ప్రతిభా వికాసానికి డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మరో వినూత్న అడుగు

- తొలిసారిగా 'ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్-2026' కర్టెన్ రైజర్
- ఆగస్టు 12-14 వరకు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో రాష్ట్రస్థాయి సాంస్కృతిక మహోత్సవం
- విద్యతో పాటు సృజనాత్మకత, నాయకత్వం, వ్యక్తిత్వ వికాసానికి సమాన ప్రాధాన్యత - ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్



**విజయవాడ,జూలై, 28,(మనం న్యూస్):** విద్యార్థుల సమగ్రాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని డా. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం (డా. ఎన్టీఆర్ యూహెచ్ఎస్), విజయవాడ తొలిసారిగా నిర్వహిస్తున్న 'ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్-2026' కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మంగళవారం విశ్వ విద్యాలయంలో సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి విశ్వవిద్యాలయం సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనుబంధ మెడికల్, డెంటల్ కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి, పరస్పరం అనుభవాలను పంచుకోవడానికి, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించుకోవడానికి ఈ ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్-2026 ఉత్తమ వేదికగా నిలుస్తుందన్నారు. తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ సాంస్కృతిక మహోత్సవం భావి వైద్యుల్లో ప్రతిభను వెలికితీయడమే కాకుండా సృజనాత్మకత, స్నేహభావం, ఐక్యత, సాంస్కృతిక విలువలను మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మక వార్షిక వేడుకగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సంభాషణా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన మరింత పెరుగుతాయని తెలిపారు. వైద్య విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికీ విశ్వవిద్యాలయం సమాన ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.

### ఆగస్టు 12-14 వరకు ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో నిర్వహణ

ఇంటర్ కాలేజియేట్ కల్చరల్ మీట్-2026 ను ఆగస్టు 12 నుంచి 14 వరకు గుంటూరు జిల్లా చినకాకానిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాలలో నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రాష్ట్రస్థాయి సాంస్కృతిక వేడుకల్లో సింగింగ్, క్లాసికల్ డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, మోనో యాక్టింగ్, క్విజ్, యోగాసనాలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ (రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్) డా. సూర్యప్రభ, డైరెక్టర్ (పబ్లికేషన్స్) డా. కె. సుధ, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యం - వీఎంసీ

- నగరంలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాలపై ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ,జూలై, 28,(మనం న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ఆధ్వర్యంలో నగరంలోని షాపింగ్ మాల్స్, వాణిజ్య సముదాయాలు, కార్యాలయ భవనాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, హోటళ్లు మరియు ప్రజలు అధికంగా సందర్శించే ఇతర భవనాల్లో ఆకస్మిక అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం ఎం.జి రోడ్లో గల చెన్నై షాపింగ్ మాల్ లో వియంసి ఫైర్ సిబ్బంది ఆకస్మికతనికి నిర్వహించారు. తనిఖీల సందర్భంగా భవనాల్లో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరాలు, ఫైర్ అలారం వ్యవస్థలు, స్మోక్ డిటెక్టర్లు, స్ప్రింక్లర్ వ్యవస్థలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఎగ్జిట్ సూచిక బోర్డులు, విద్యుత్ భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు సురక్షితంగా బయటకు వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు మాట్లాడుతూ, ప్రజల రక్షణ దృష్ట్యా ప్రతి భవన యాజమాన్యం అగ్నిమాపక భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అగ్నిమాపక పరికరాలను ఎల్లప్పుడూ వినియోగానికి సిద్ధంగా ఉంచడంతో పాటు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించాలని తెలిపారు. అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాల నిర్వహణను కాలానుగుణంగా చేపట్టి, సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. తనిఖీలలో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లి, తక్షణమే సరిదిద్దాలని ఆదేశించినట్లు తెలిపారు. భద్రతా నిబంధనలను పాటించని యాజమాన్యాలపై అమలులో ఉన్న చట్టాలు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకుని నగరవ్యాప్తంగా అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రతి సంస్థ అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వీఎంసీ ఫైర్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో కూటమి డోర్-టు-డోర్ 2వ డివిజన్లో గద్దె క్రాంతికుమార్ ఇంటింటి ప్రచారం



విజయవాడ తూర్పు, జూలై 28: (మనం న్యూస్)ః కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమం తూర్పు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోందని తెలుగుదేశం యువనేత గద్దె క్రాంతికుమార్ తెలిపారు.మంగళవారం తూర్పు నియోజకవర్గంలోని 2వ డివిజన్ పడవల రేవు సెంటర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన డోర్-టు-డోర్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ విజయాలను వివరించేందుకు వెళ్తుంటే వారే స్వచ్ఛందంగా ఎదురొచ్చి తమకు అందుతున్న సంక్షేమ పథకాలు, తమ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తున్నారని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. 25 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.సామాజిక పింఛన్లు ప్రతి నెల ఒకటో తేదీన అందడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, విద్యార్థుల కోసం తల్లికి వందనం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని గద్దె క్రాంతికుమార్ తెలిపారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలను నేరుగా తెలియజేయవచ్చని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు దాసరి గాబ్రియల్, డివిజన్ అబ్జర్వర్ గద్దె ప్రసాద్, సుగసాని రత్నశ్రీ కృష్ణ ప్రసాద్, ముత్యాల కృష్ణ కిషోర్, ఎలమంచిలి రాజశేఖర్, కొండిపాటి శ్రీకృష్ణ, దేవరపల్లి శ్రీహరి, దోమకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధిని ప్రజలకు వివరించిన మల్లెల ఈశ్వర్‌రావు



విజయవాడ, జూలై 28: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్లో నిర్వహించారు. కుమ్మరిపాలెం సెంటర్లోని 52వ బూత్ పరిధిలో 38వ డివిజన్ అధ్యక్షుడు సురభి బాలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలు, సలహాలు, సూచనలను స్వీకరించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి నందం భవానీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి ఈశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి మారోజు మోహన్, కంభంపాటి దుర్గారావు, బూత్ కన్వీనర్లు దొడ్డి సత్తిబాబు, చింతపల్లి సత్యనారాయణ, షేక్ యూసుబ్, విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశంతో ప్రజల వద్దకు కూటమి పాలన

- ప్రతి ఇంటి అభిప్రాయమే పార్టీకి మార్గదర్శకం: బొండా రవితేజ



విజయవాడ, సెంట్రల్ జూలై 28 (మనం న్యూస్)ః 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి ఇంటి అభిప్రాయాన్ని తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యమని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా రవితేజ అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 33వ డివిజన్ సత్యనారాయణపురంలోని అబ్బూరివారి వీధిలో మంగళవారం నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తోందని బొండా రవితేజ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.సెంట్రల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, పార్కులు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని చెప్పారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తోందని, అవసరమైన పేద కుటుంబాలకు సొంత నిధులతో జీవనోపాధి పరికరాలు, ఇతర సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న 45 రోజుల పాటు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బొండా రవితేజ తెలిపారు. కార్యక్రమంలో వేమూరి ఆనందసూర్య, తుమ్మలపెంట శ్రీనివాస్, గార్లపాటి విజయ్కుమార్, నాళం కోటేశ్వరరావు, పొట్లూరి కృష్ణప్రసాద్, చిలువేరు శ్రీనివాస్, నాగయ్య, అనిల్కుమార్, శోభనాచలం, మాధవరావు, కుందా వెంకటేశ్వరరావు, వల్లూరు సుబ్బారావు, యాబాజీ మహేష్, జొన్నలగడ్డ సాయి, కాశీనాధుని సుధాకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# 64వ డివిజన్లో ఇంటింటికి తెలుగుదేశం

- 45 రోజుల పాటు ప్రజల మధ్యే పార్టీ శ్రేణులు
- ప్రభుత్వ అభివృద్ధిని ఇంటింటికీ చేర్చే లక్ష్యం
- బొండా సిద్ధార్థ

విజయవాడ, సెంట్రల్ జూలై 28 (మనం న్యూస్)ః విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్లో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. కండ్రిక ట్రాన్స్ఫార్మర్ రోడ్డు నుంచి వాటర్ ట్యాంక్ వరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా సిద్ధార్థ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, తెలుగుదేశం పార్టీ విధానాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని బొండా సిద్ధార్థ తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 21 డివిజన్లలో పార్టీ శ్రేణులు గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేస్తున్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వంలో రహదారులు, పార్కులు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తున్నారని, అలాగే సొంత నిధులతో పేద కుటుంబాలకు పెన్షన్లు, కుట్టు మిషన్లు, ఇస్త్రీ బండ్లు, తోపుడు బండ్లు తదితర జీవనోపాధి పరికరాలను అందిస్తూ అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఖిఐఖ) కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిందని, అదే ఉత్సాహంతో రానున్న 45 రోజుల పాటు 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు చేరవేస్తామని బొండా సిద్ధార్థ స్పష్టం చేశారు. కార్యక్రమంలో 64వ డివిజన్ అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి ఎస్కే బాబు, పార్లమెంట్ అధికార ప్రతినిధి విజ్జమూరి సతీష్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పలగాని భాగ్యలక్ష్మి, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు, యూనిట్ ఇన్చార్జి వరలక్ష్మి, కోమరి రాజేష్, కంకణాల బాబు, పొట్లూరి అప్పలనాయుడు, తిరుపతిరావు, వెంకట్, కొరడా రమణ, అఖిల్, కన్నా, రమేష్, తేళ్ల భవాని తదితరులు పాల్గొన్నారు.



# వేద విద్యార్థులకు 'వేద దివ్య దర్శనం'



- ఇంద్రకీలాద్రి చరిత్రలో తొలిసారి ప్రత్యేక పాలసీ
- శాకంభరి ఉత్సవాల్లో అమలు

విజయవాడ ఇంద్రకీలాద్రి జూలై 28: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం చరిత్రలో తొలిసారిగా వేద విద్యార్థుల కోసం 'వేద దివ్య దర్శనం' పేరుతో ప్రత్యేక దర్శన విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సీనా నాయక్ ఆదేశాల మేరకు ఈ కొత్త విధానం అమలులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.పోరంకిలోని దేవస్థాన వేదపాఠశాల విద్యార్థులకు ప్రతి పండుగ, పౌర్ణమి, అమావాస్యతో పాటు ఇతర విశేష పర్వదినాల్లో దుర్గమ్మ ప్రత్యేక దర్శనం కల్పించేలా ఈ పాలసీ రూపొందించారు. ప్రస్తుతం జరుగుతున్న శాకంభరి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఈ విధానాన్ని తొలిసారిగా అమలు చేశారు.ఇటీవల జరిగిన తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఈ పాలసీకి సంబంధించిన ప్రతిపాదనకు ఈఓ సీనా నాయక్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. వేదాలను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడం, వారిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే ఈ నిర్ణయం ఉద్దేశమని దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. ఈ నిర్ణయంపై వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు, మేధావులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై ప్రతి విశేష పర్వదినంలోనూ 'వేద దివ్య దర్శనం' విధానాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని దేవస్థానం అధికారులు వెల్లడించారు.

# మార్కెట్ అనుసంధానం, నాణ్యత, సాంకేతికతతో ఎంఎస్ఎంఈల పోటీతత్వాన్ని పెంపొందించాలి




**▸▸ మచిలీపట్నంలో రెండు రోజుల వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**

**మచిలీపట్నం: జూలై 28,(మనం న్యూస్):** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. 'మార్కెట్ అనుసంధానం, నాణ్యత, సాంకేతికత ద్వారా ఎంఎస్ఎంఈల పోటీతత్వాన్ని బలోపేతం చేయడం' అనే అంశంపై ఎంఎస్ఎంఈ టూల్ రూమ్-సిఐటిడి, హైదరాబాద్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఆర్ఏఎంపి పథకం కింద మచిలీపట్నంలోని విజయ శ్రీ ఫంక్షన్ హాల్లో మంగళవారం ప్రారంభమైన రెండు రోజుల వెండర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కృష్ణా జిల్లా వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడక్ట్ (ఓడిఓపి) కింద ఎంపికైన ఇమిటేషన్ జ్యువెలరీ, కలంకారి రంగాలకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, మార్కెట్ అనుసంధానం, నాణ్యత, బ్రాండింగ్, సాంకేతిక పరిజ్ఞానం, ఎగుమతి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే స్థానిక పారిశ్రామికవేత్తలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బయ్యర్-సెల్లర్ మీట్ల ద్వారా పెద్ద సంస్థలతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలు ఏర్పరచుకొని తమ ఉత్పత్తులకు కొత్త మార్కెట్లను విస్తరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ. సుధాకర్, కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ ఆశుతోష్ సింగ్, హ్యాండీక్రాఫ్ట్స్ ప్రమోషన్ ఆఫీసర్ రవీంద్ర గౌతమ్, జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కె. నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కె. వేణు, ఎన్ఎస్ఐసి మేనేజర్ కిరణ్, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ డైరెక్టర్ వి. సాంబశివరావు, ఎంఎస్ఎంఈ టూల్ రూమ్-సిఐటిడి డిప్యూటీ డైరెక్టర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్. వెంకట కృష్ణ, ఇమిటేషన్ జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి. సుబ్బారావు, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్), మచిలీపట్నం మేనేజర్ (పర్చేజ్) ఎ. శ్రీకాంత్, పారిశ్రామికవేత్తలు, ఇమిటేషన్ జ్యువలరీ, గుర్రపు డెక్క కళాకృతులు, కలంకారి రంగాల వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాంకు పటిష్ట భద్రత

**▸▸ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూలై, 28,(మనం ప్రతినిధి):** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.. అయినప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులు, సిబ్బందిని సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు ఏదుపాటి రామయ్య (తెదేపా), పి. సురేష్ బాబు (బీజేపీ), వై.ఆంజనేయ రెడ్డి (వైఎస్ఆర్సీపీ), మురళీకృష్ణ (ఐఎన్సీ), జడగం శ్రీనివాసరావు (జనసేన పార్టీ), పవన్ కార్తీక్ (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి పంట రుణానికి తప్పనిసరిగా పంట బీమా చేయాలి



**▸▸ ఎల్ నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి**

**▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజి ఆదేశాలు**

**మచిలీపట్నం: జూలై 28,(మనం న్యూస్):** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు వరి సాగుపై అపోహలు లేకుండా, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మొగ్గు చూపేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని తన క్యాంపు కార్యాలయం నుంచి వ్యవసాయ, ఉద్యాన, డ్వామా తదితర శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సాధారణం కంటే సుమారు 40 శాతం వరకు వర్షపాతం లోటు నమోదయ్యే అవకాశముందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, అందుబాటులో ఉన్న నీటి వనరులు ప్రధానంగా తాగునీటి అవసరాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా బ్లాక్గ్రామ్ (మినుములు)తో పాటు ఇతర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఆర్థికంగా లాభదాయక ఫలితాలు పొందవచ్చని ఆయన సూచించారు. రైతులను వరి సాగు వైపు కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించడం వ్యవసాయ శాఖ అధికారుల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల ప్రయోజనాలపై వ్యవసాయ విస్తరణ అధికారులు శాస్త్రీయంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, రైతులు తీసుకునే ప్రతి పంట రుణానికి తప్పనిసరిగా పంట బీమా చేయించేలా చర్యలు తీసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకర్లు, రైతుల మధ్య ఎలాంటి అపోహలు లేకుండా ప్రతి అర్హ రైతుకు పంట బీమా సదుపాయం అందేలా బ్యాంకులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు సాగునీటి ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటి లభ్యత తక్కువగా ఉండటంతో వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతుకు సరైన సమాచారం అందించి, నీటి సంరక్షణతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై చైతన్యం కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకునేలా మార్గనిర్దేశం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ టెలికాన్ఫరెన్స్లో వ్యవసాయ, ఉద్యాన, డ్వామా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలి

**▸▸ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండకూడదు**

**▸▸ అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలి**

**▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**మచిలీపట్నం, జూలై 28,(మనం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్), ఐసీడీఎస్, జిల్లా పంచాయతీ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఆయా పనుల వారీగా పురోగతిని సమీక్షించారు. జిల్లాలో తాగునీటి పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించిన కలెక్టర్, వర్షాభావ పరిస్థితుల వల్ల రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో వ్యవహరించాలని సూచించారు. కాలువల ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట మోటార్లు, పంపులు, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా విషయంలో రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గత సమావేశంలో నిర్దేశించిన ఐహెచ్హెచ్ఎల్ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్లో ఉన్న పనులను వెంటనే గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (ఐహెచ్హెచ్ఎల్) పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి తదుపరి సమీక్ష సమావేశం నాటికి పూర్తి స్థాయిలో గ్రౌండ్ చేయాలని స్పష్టం చేశారు. నిధుల కొరత కారణంగా ఎక్కడా పనులు నిలిచిపోకుండా అవసరమైతే గ్రామపంచాయతీ నిధులను వినియోగించి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొత్తగా మంజూరైన వ్యక్తిగత గృహ మరుగుదొడ్లను కూడా ఆలస్యం లేకుండా ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సీఎస్ఆర్, ఇతర అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టులను కూడా వేగవంతం చేసి, సంబంధిత సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ సోమశేఖర్, ఈఈ నటరాజ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిపిఓ ఎం ధనలక్ష్మి, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనంద్, డివిజన్లు, మండలాల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న యువ క్రీడాకారులకు

# జనచైతన్య గ్రూప్స్ చైర్మన్ మాదల చైతన్య ప్రోత్సాహం



**గుంటూరు జులై 28 (మనం న్యూస్ ప్రతినిధి):** కామన్వెల్త్ క్లాసిక్ ఈక్విప్డ్ పవర్లిఫ్టింగ్ ఛాంపియన్షిప్-2026లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన మదీర షానన్, బొల్లు లికిత,సంక కౌశిక్ క్రీడాకారులు, వారి కోచ్ సాయి రేవతి తో కలిసి జనచైతన్య గ్రూప్స్ చైర్మన్ మాదల చైతన్య ని మర్యాదపూర్వకంగా కలిసి, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయంపై విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారి ప్రతిభను అభినందించిన మాదల చైతన్య , వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది.దేశం కోసం అంతర్జాతీయ వేదికపై పోటీ పడనున్న ఈ యువ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి భారతదేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ,వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. క్రీడాకారులను ప్రోత్సహిద్దాం..

## హెడ్ కానిస్టేబుల్ ప్రభుకుమార్ కుటుంబానికి చెక్కు అందజేసిన సీపీ రాజశేఖర్ బాబు



విజయవాడ సెంట్రల్, జూలై 28 (మనం న్యూస్): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీరులపాడు పోలీస్స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మొగిలి ప్రభుకుమార్ కుటుంబానికి రూ.20.40 లక్షల గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ బీమా చెక్కును నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు అందజేశారు.ప్రజా రక్షణలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నేతృత్వంలో ది న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ ద్వారా హోంగార్డుల నుంచి అన్ని కేడర్ల పోలీసు సిబ్బందికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరులపాడు పోలీస్స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మొగిలి ప్రభుకుమార్ ఈ ఏడాది ఏప్రిల్ 26న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ నేపథ్యంలో మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కుమారుడు మొగిలి అఖిల్బాబుకు రూ.20.40 లక్షల బీమా క్లెయిం చెక్కును కమిషనర్ అందజేశారు. కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కె.జి.వి. సరిత, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సోమయ్య, ది న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ రిటైర్డ్ డివిజనల్ మేనేజర్ ఎస్.వి. సుబ్బారావు, డివిజనల్ అధికారి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్ఓసీ పత్రాల పంపిణీ




- మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో లబ్ధిదారులకు సహాయం

విజయవాడ, పశ్చిమ జూలై 28 (మనం న్యూస్): నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు, కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలు పంపిణీ చేశారు.51వ డివిజన్కు చెందిన గొల్లపల్లి సామ్యూల్ (65) గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.6.95 లక్షల విలువైన ఎల్ఓసీ మంజూరైంది. 52వ డివిజన్ బ్రాహ్మణ వీధికి చెందిన మామిడి శివ (39) హెర్నియా శస్త్రచికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా, రూ.4.31 లక్షల విలువైన ఎల్ఓసీ అందజేశారు. అదే డివిజన్ కొత్తపేటకు చెందిన రిక్షా తాతారావుకు హిప్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్స కోసం రూ.2.47 లక్షల విలువైన ఎల్ఓసీని అందించారు.ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అవసరమైన వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నున్న కృష్ణ, కూటమి నాయకులు బాదర్ల శివ, శనివారపు శివ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డోర్ టు డోర్ చెత్త నూరు శాతం జరగాలని, రోడ్ల పై చెత్త వేసే వారికి అపరాధ రుసుము విధించాలని నగర కమిషనర్




గుంటూరు నగర పాలక సంస్థ జూలై 28 (మనం న్యూస్ ప్రతినిధి): నగరంలో డోర్ టు డోర్ చెత్త నూరు శాతం జరగాలని, రోడ్ల పై చెత్త వేసే వారికి అపరాధ రుసుము విధించాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ సెక్షన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,నగరంలో గార్బేజ్ పాయింట్లు ఉండకూడదని, ప్రజలు రోడ్ల పై మరియు సైడు కాడువల్లో చెత్త వేయకుండా చూడాలని, ఎవరైనా చెత్తను రోడ్ల పై వేస్తే వారికి అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. నగరంలో ఆగష్టు నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదిస్తున్నామని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలు ప్రజలకు వివరించి,వారికి అవగాహన కార్యమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని, త్వరలోనే దీనిపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని, నిర్దేశిత తేదీ తరువాత సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడే వారికి అపరాధ రుసుములు విస్తామని తెలియచేశారు. అలాగే ప్రధాన డ్రైన్లలోని సిల్ట్ ను తీసిన తరువాత వెంటనే సదరు ప్రాంతం నుండి సిల్ట్ ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే గుంటూరు నగరానికి 200 ఈ ఆటోలు రానున్నాయని,సదరు ఆటోల ఏ ఏ డివిజన్ కు ఎన్ని వాహనాలు కేటాయించాలో మరియు ఎన్ని గృహాలకు వాడాలో ప్రతి గృహంలో చెత్త సేకరించేలా మ్యాపింగ్ సిద్దం చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో స్వీపింగ్ చేయడానికి స్వీపింగ్ మిషన్లు వినియోగిస్తున్నామని, సదరు మిషన్లు క్లీన్ చేయని రోడ్డు మార్జిన్లను పారిశుధ్య కార్మికుల ద్వారా క్లీనింగ్ చేయించాలన్నారు. హై వే సబ్ వెల పై కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సదరు ప్రాంతాలలో ఎవరు గార్బేజ్ వేయకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని, సదరు ప్రాంతాలలో దోమలు పెరగకుండా యాంటి లార్వ కార్యక్రమాలు చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల హాజరును యఫ్.ఆర్.యస్ విధానం ద్వారా నే సేకరించాలని, ఈ విధానంలో సమస్యలేమైనా ఉంటె అధికారుల దృష్టికి తీసుకురావాలని, వెంటనే సదరు సమస్యను పరిష్కామని తెలియచేశారు.సదరు సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సాంబశివరావు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ శాంతి కళ, యం.హెచ్.ఓ డాక్టర్ సురేష్, శానిటరీ సుపెర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్కు అనూహ్య స్పందన

- ప్రజల నుంచి భారీగా వినతులు
- సమస్యల పరిష్కారానికి చర్యలు
- కూటమి నేతలు

విజయవాడ, పశ్చిమ జూలై 28 (మనం న్యూస్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. వివిధ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వినతిపత్రాలు సమర్పించారు. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నున్న కృష్ణ, బీజేపీ నాయకుడు పోతిన భేసు కంటేశ్వరుడు తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వైద్య సహాయం, స్థానిక మౌలిక సదుపాయాల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలు అందజేశారు. వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి అర్హులకు న్యాయం జరిగేలా ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దేవిన హరిప్రసాద్, ఈగల సాంబశివరావు, గడ్డం సాంబశివరావు, ప్రభుచరణ్, దాడి మురళీకృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.




## జీవో 396తో దస్తావేజు లేఖరుల ఉపాధికి గండి



- సంక్షేమ సంఘం ఆందోళన
- మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డికి వినతిపత్రం అందజేత

మంగళగిరి, జూలై 28, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ విధానంలో 'రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు - ఖుశీ' ఏర్పాటు చేసేందుకు జారీ చేసిన జీవో నెం. 396పై గుంటూరు జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జీవో అమలు తో దస్తావేజు లేఖరుల ఉపాధి దెబ్బతిన డమే కాకుండా ప్రజల ఆస్తుల చట్ట భద్రతకు కూడా ముప్పు ఏర్పడుతుందని సంఘ నేతలు అభిప్రాయ పడ్డారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ మక్కిన ప్రకాష్, శిరం శెట్టి మహేష్, మంగళగిరి అధ్యక్షుల ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు మంగళవారం తాడేపల్లిలోని కార్యాలయంలో మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ వేమారెడ్డిని కలిసి సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే పునరాలోచించాలని వారు కోరారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీలు లాభాపేక్షతో పనిచేస్తాయని, అందువల్ల కాలక్రమేణా యూజర్ ఛార్జీల పేరిట ప్రజల నుంచి అదనపు రుసుములు వసూలు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ విధానం కారణంగా సాంకేతిక అవగాహన లేని గ్రామీణ రైతులు, నిరక్షరాస్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, దీనిని ఆసరాగా చేసుకుని టెక్నికల్ బ్రోకర్లు పుట్టుకొచ్చి సామాన్యులను దోపిడీ చేసే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రైవేట్ ఏజెన్సీల సర్వర్లలో ప్రజల ఆధార్ కార్డ్, వేలిముద్రలు, పాన్ కార్డ్ వంటి అత్యంత గోప్యమైన సమాచారం నిక్షిప్తం కావడం వల్ల డేటా లీక్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న రిజిస్ట్రేషన్ 2.0 ప్రైమ్ విధానం ద్వారా క్రయవిక్రయ దారుల ఆస్తుల కు పూర్తి చట్టభద్రత లభిస్తోందని, ప్రక్రియ కూడా సులభంగా ఉందని ప్రజలు మరియున్యాయనిపుణులు ఆమోదం తెలుపుతున్నారని నేతలు గుర్తు చేశారు. అందువల్ల ప్రైవేటీకరణకు దారితీసే జీవో 396 ప్రతి పాదనలను ఉపసంహరించు చాలని వారు డిమాండ్ చేశారు.సంఘ ప్రతినిధుల వినతిని స్వీకరించిన దొంతిరెడ్డి వేమారెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యను వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గంజాయి, ట్యాబ్లెట్లు అమ్ముతున్న ఇద్దరు యువకులను అరెస్ట్ చేసిన పాత గుంటూరు పోలీసులు

గుంటూరు తూర్పు జూలై 28 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరు జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో పాత నేరస్తులపై నిఘా పెట్టి,ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీఆదేశాల మేరకుఈస్ట్ డి.ఎస్పి టి. సీతారాం పర్యవేక్షణ లో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ వెంకట ప్రసాద్ గారు తన పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్న గంజాయి అమ్మే వారి పై నిఘా పెట్టి, వారి కదలికలను ఎప్పటికప్పుడు పసిగడుతూ ఎవరైనా గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తుంటే, వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి అరెస్ట్ చేస్తున్నారు.దీనిలో భాగంగా మంగళవారం (28.07.2026) పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ఆపోజిట్ కరెంట్ ఆఫీసు ప్రక్కన పొలంలో గంజాయి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 1100 గ్రాముల గంజాయిని,తొమ్మిది షీట్స్ టాబ్లెట్స్, (1 షీట్ కు 10 టాబ్లెట్స్ ),మరియు ఋ 9000/- రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు,కేసు వివరాలు.గుంటూరుకు చెందిన1. షేక్ మస్తాన్ తండ్రి (లేట్) బాబు, 25 సం.లు., కులము: ముస్లిం , నివాసము. బారాఇమామ్ పంజా, 0 లైన్,ఆనంద్ పేట్, పాత గుంటూరు, గుంటూరు టౌన్. 2.షేక్ మస్తాన్ మున్నా తండ్రి, అబ్దుల్ రెహ్మాన్ , 27 సం.లు., కులము: ముస్లిం , నివాసము. 2 వ లైన్,అల్లినగర్,పాత గుంటూరు, గుంటూరు టౌన్.పై ఇరువురు మద్యం త్రాగుటకు,పొగ త్రాగుటకు , చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందుల వలన ఎలాగైనా డబ్బులు సంపాదించాలని, మాచిరాజు వారికి వీధిలో ఉంటున్న బిలాల్ అనే అతను సంప్రదించగా,గంజాయి మత్తు బిళ్ళలు గోవా నుంచి తీసుకొస్తే ఎక్కువ లాభం వస్తుందని బిలాల్ తమతో చెప్పగా అందుకు మేము సరే అన్నాము.అంతట బిలాల్ గోవా వెళ్లి రెండు కేజీల గంజాయి మరియు టాబ్లెట్స్ రెండు బాక్సులు (అనగా 1 బాక్స్ కు 10 షీట్స్, 1 షీట్ కు 10 టాబ్లెట్స్ ) తీసుకొని వచ్చినాడు . అందులో బిలాల్ 700 గ్రాములు గంజాయి, టాబ్లెట్స్5 షీట్స్ తీసుకొన్నాడు. మస్తాన్ 700 గ్రాములు గంజాయి, టాబ్లెట్స్8 షీట్స్ తీసుకొన్నాడు. మున్నా 600 గ్రాములు గంజాయి,7 షీట్స్ టాబ్లెట్స్ తీసుకున్నాడు. గంజాయి 50 గ్రాములు ప్యాకెట్లు తయారు చేసి ఒక్కో ప్యాకెట్ నాలుగు వందలు చొప్పున అమ్ముకుంటూ సుమారు 100 గ్రాములు వరకు గంజాయిని మరియు టాబ్లెట్స్ 1 ఒకటికి మూడు వందల రూపాయలు చొప్పున ఇరువురము అమ్ముతూ బయట పరిస్తితులు బాగాలేవు ఒక్కసారి ఇరువురము మాట్లాడుకొనుటకు ప్రగతి నగర్ కు వచ్చినాము అంతలో మీరు వచ్చి పట్టుకొన్నారు. అంతట మస్తాన్ నేను గంజాయి మరియు టాబ్లెట్స్ అమ్మగా వచ్చిన డబ్బుల్లో నా ఖర్చులకు పోను 3000 రూపాయలు మిగిలినవి అని చెప్పినాడు, నా వద్ద 600 గ్రాములు గంజాయి మరియు 6 షీట్స్ టాబ్లెట్స్ ఉన్నవి అని చెప్పినాడు. మున్నా తనవద్ద 500 గ్రాముల గంజాయి 3 షీట్స్ టాబ్లెట్స్ మరియు గంజాయి మరియు టాబ్లెట్స్ అమ్మగా వచ్చిన డబ్బుల్లో నా ఖర్చులకు పోను 6000 రూపాయలు మిగిలినవి అని చెప్పినాడు.అరెస్ట్ వివరాలు మంగళవారం అనగా12.15 గంటలకు ప్రగతినగర్ ఆపోజిట్ కరెంట్ ఆఫీసు పొలాల్లో మేము ఉండగా మా వద్ద మిగిలిన గంజాయి మరియు టాబ్లెట్స్ మరియు డబ్బులు పోలీస్ వారు స్వాదీన పరచుకొని, నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది.ఈ



సందర్భంగా గుంటూరు జిల్లా ఈస్ట్ స్ డిఎస్పి అయిన టి. సీతారాం, మాట్లాడుతూ,ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీస్ ఆదేశాలు తో గుంటూరు జిల్లా ఈస్ట్ సబ్ డివిజన్ లో గంజాయి మహమ్మారిని కూకటివేళ్ళతో పెకలించి, నిర్మూలించడానికి పటిష్ట ప్రణాళి కలు రూపొందించామని,పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బృందాలను నియమిం చి, ఈగల్ టీం వారితో సమన్వయం చేసుకుంటూ గంజాయి విక్రయం,వినియోగం మరియు సరఫరా చేసే వారిని కనిపెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి కేసుల్లోని పాత నేరస్తులపై నిఘా పెట్టి,వారి కదలికలు,వారు చేసే పనులు, వారి జీవన విధానం, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తూ ఎక్కడైనా ఏవైనా అనుమానాస్పద విషయాలు వారిలో కనిపిస్తే వెంటనే వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము.పై కేసులో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన గుంటూరు ఈస్ట్ డి.ఎస్పి టి. సీతారాం ని, పాత గుంటూరు సిఐ వెంకట ప్రసాద్ ని మరియు సిబ్బంది రామరావు, రాధాకృష్ణ,నూరుద్దీన్, రామరావు ను గుంటూరు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, ఐపీఎస్ అభినందించినారు.

# డీఎస్సీ అక్రమాలపై... నైతిక బాధ్యత వహించాలి

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేః మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.
- ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్. కాంగ్రెస్ పార్టీ యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో భారీ నిరసన ర్యాలీ ...
- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు, ఫీజు రియంబర్స్మెంట్ విధానం, నిరుద్యోగ భృతి, నీట్ పేపర్ లీకేజీ డిమాండ్ పై ఆందోళన చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు.



విజయవాడ,జులై28(మనం న్యూస్): ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొన్న జరిగిన డీఎస్సీ అక్రమాలపై విచారణ జరపాలని రాష్ట్ర హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తప్పుడు ధృవత్రాలతో డీఎస్సీలో ఉద్యోగాలు - స్పోర్ట్స్ కోటా పేరుతో అతిపెద్ద కుంభకోణం జరిగింది. ఏ మాత్రం అర్హత లేని వారిని నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని పాఠశాలల్లో మ్యాథమెటిక్స్ సైన్స్ టీచర్లు గానీ నియమిస్తే వారు విద్యార్థులకు ఏం బోధిస్తారు ? వీరి పాఠాలు విన్న విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది ??... అని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. లక్షలాది మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును గందరగోళం లోకి నెట్టిన మెగా డీఎస్సీ అక్రమాలపై హైకోర్టు స్పందించింది అన్ని ఆధారాలతో డీఎస్సీ అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. పిటిషన్ లో ప్రస్తావించిన అంశాలను పరిగణలోకి తీసుకొని డీఎస్సీ అక్రమాలపై విచారణ జరపాలని హైకోర్టు తేల్చిచెప్పింది. కేంద్రంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరహాలోనే రాష్ట్రంలో కూడా నారా లోకేష్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిందే, పేపర్ లీక్ కు పక్కా ఆధారాలు ఉన్నాయి. అడ్డగోలుగా పోస్టులు అమ్ముకున్నారు అందుకోసం ఏకంగా జీవో లు తెచ్చారు అడ్డంగా దొరికిపోయిన బాధ్యత వహించరా ?? దేశంలో జెన్ -జీ తరహా ఉద్యమం జరిగింది విద్యార్థి, యువత, నిరుద్యోగులు రోజుల పాటు ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచారు. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి తన మంత్రి తో ఏ విధంగా రాజీనామా చేయించిందో - అదే తరహాలో రాష్ట్రంలో కూటమిలో భాగస్వామ్య ఉన్న బిజెపి కూడా స్పందించి రాష్ట్ర విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించాల్సిందే. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, నల్లగట్ల స్వామిదాస్, ఎమ్మెల్సీ రుహుల్లా, ఇన్చార్జులు తన్నీరు నాగేశ్వరరావు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జిల్లా యువజన విభాగం -విద్యార్థి విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య- కోమల్ సాయి- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర -పలువురు మాజీ కార్పొరేటర్లు స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీ అవకతవకలపై న్యాయం కోసం మంగళగిరి నుంచి గుంటూరుకు 300 మంది యువకులు,విద్యార్థులతో ధర్నా: ఇన్చార్జ్ వేమారెడ్డి




మంగళగిరి, జులై 28, మనం న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గం నుంచి దాదాపు 300 మంది విద్యార్థులు, యువకులు గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు బయల్దేరారు.ఈ కార్యక్ర మాన్ని మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు బైక్ ర్యాలీని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థి విభాగ అధ్యక్షుడు పులగం సందీప్ రెడ్డి, యువజన విభాగ అధ్యక్షుడు మహ్మద్ సయ్య ద్ గౌస్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో జరిగిన అవకత వకలపై ఈరోజు కోర్టు కూడా ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని పేర్కొ న్నారు. వెంటనే అన్ని వివరాలను వెరిఫై చేసి ప్రభుత్వం కోర్టుకు దాఖలు చేయాలని కోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. ఇది చాలా దుర్మార్గ మైన విధానమని, ఉద్యోగా లు వచ్చే అవకాశం ఉన్న ఎంతోమంది యువత అన్యాయానికి గురవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని యువతకు న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచ నల మేరకు ఈ నిర్ణ యం తీసుకున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదని, ఉద్యోగాలు కూడా కల్పించలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లు కూడా ఇప్పటి వరకు చెల్లించలేదని ఆరోపించా రు. ఫీజు రీయిం బర్స్మెంట్ డబ్బులు రాకపోవడంతో విద్యార్థు లకు సర్టిఫికెట్లు కూడా రావడం లేదని, దీంతో వారు ఉద్యోగాలకు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు.మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ ఇవాళ రాష్ట్రంలో ముఖ్యం గా యువత, విద్యార్థి లోకం ఎన్నో రకాలు గా మోసపో యారని అన్నా రు. డీఎస్సీ లో జరిగిన మోసాలపై, అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయా లని, ఫీజు రీయింబ ర్స్మెం ట్లు, నిరు ద్యోగ భృతి వంటివి వెంటనే విడుదల చేయాలని కోరా రు. బాధి తులందరికీ న్యాయం జరిగేంత వరకు పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు.యువత భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ వారిని ఆశీర్వదించి గుంటూరుకు పంపిస్తున్నామని వేమారెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ యువత,విద్యార్థి నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్ర మీ మారట్స్ ఏర్పాటు ద్వారా రేషన్ డీలర్లను,డీలర్ల వ్యవస్థను ఆర్థికంగా బలోపేతం

- జాయింట్ కలెక్టర్. ఇలక్కియా,ఐఏఎస్.
- పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మీ మార్టలు ప్రారంభం.
- ఆగష్టు 15 నుండి ఎన్టీఆర్ జిల్లా లో కూడా...

**విజయవాడ, జులై,28,(మనం న్యూస్)ః** రేషన్ డీలర్ల వ్యవస్థను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సివిల్ సప్లయ్స్ డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 12 ఎంపిక చేసిన జిల్లాలలో మీ మార్ట్ లను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అయ్యింది. ఇందుకోసం ఆగష్టు 15 వ తేదీ నాటికి ఒక్కొక్క జిల్లాలో 100 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1200 మీ మార్ట్ ల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలో 9 మీ మార్ట్ లను పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగష్టు 15 నుండి ఎన్టీఆర్ జిల్లా లో కూడా ఈ మీ మార్ట్ లు ఏర్పాటు కాబోతున్నాయి. ఇందుకు సంభందించి రేషన్ డీలర్ల ఎంపిక ప్రక్రియ కూడా పూర్తయ్యింది. ఎంపిక చేసిన డీలర్లకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియా సమక్షంలో ఫ్రాంటియర్ మార్కెట్ వారి ప్రతినిధిచే మీ మార్ట్ ల యొక్క విధి విధానాలు వివరించడం జరిగింది. డీలర్లు మీ మార్ట్ ల పనితీరు ఎలా ఉండబోతోంది అని తెలుసుకోవడం తో పాటూ వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ మీ మార్ట్ ల ఏర్పాటు కొరకు డీలర్లకు లక్ష రూపాయలవరకు బ్యాంకుల ద్వారా లోన్ ఇప్పించేందుకు కూడా ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. లోన్ అవసరం లేదనుకున్నవారు తమ స్వంత ఖర్చుతో కూడా



మీ మార్ట్ లను ఏర్పాటు చేసుకోవచ్చు. జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య (ఎన్సిసిఎఫ్) భాగస్వామ్యంతో పౌరసరఫరాల శాఖ మీ మార్టను ఫ్రాంటియర్ మార్కెట్ సప్లై చైన్ ద్వారా సేకరించిన ఉత్పత్తులతో ఏర్పాటు చేస్తోంది. డీలర్లు స్థానిక డిమాండ్ ఆధారంగా వస్తువులను ఆర్డర్ చేసుకుని వినియోగదారులకు అందించవచ్చు. ఇందుకోసం డీలర్ల కొరకు ఫ్రాంటియర్ సంస్థ మేరీ సహేలీ అప్లికేషను ను అభివృద్ధి చేసింది. బ్యాంకుల ద్వారా లోన్ కావాలనుకున్న డీలర్లకు డాక్యుమెంటేషన్ పూర్తి చేసి లోన్ వచ్చే విధంగా సివిల్ సప్లయ్స్ శాఖ వారు చర్యలు తీసుకుంటారు. అయితే, ఆంధ్ర మీ మార్ట్ పథకం కింద కార్యకలాపాలు ప్రారంభించే ముందు, పాల్గొనే ఎఫ్పి షాప్ డీలర్ ఫ్రాంటియర్ మార్కెటస్కు ఒకేసారి, తిరిగి చెల్లించబడని రూ.10,000/- సేవా రుసుమును చెల్లించాలి. ఈ సేవా రుసుమును షాప్ బ్రాండింగ్ (బయట పెయింటింగ్ మాత్రమే), టెక్నాలజీ ఛార్జీలు, ప్లాట్ఫారమ్ రిజిస్ట్రేషన్ ఫీజులు మరియు మూడు నెలల పాటు చేయూత అందించేందుకు కేటాయిస్తారు. మీ మార్ట్ లు ప్రారంభించే డీలర్ల కు ఫ్రాంటియర్ సంస్థ లాగిన్ ఐడి మరియు పాస్ వర్డ్ లను మేరీ సహేలి అప్లికేషను లో క్రియేట్ చేసి ఇస్తుంది. ఇది డీలర్లకు సులభతరంగా నిర్వహించే విధంగానే ఉంటుంది. మొత్తం మీద, ఆంధ్ర మీ మారట్స్ ఏర్పాటు ద్వారా రేషన్ డీలర్లను ఆర్థికంగా బలోపేతం చేయడం తో పాటూ స్థానికంగా డిమాండ్ ఉన్న వస్తువులు మార్కెట్ ధరల కంటే తక్కువ రేటుకు మంచి నాణ్యత తో సరఫరా చేసి అటు వినియోగదారులకు కూడా ప్రయోజనం కలిగించాలనే ద్విముఖ వ్యూహంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందని, రెండవ దశలో ఈ పథకాన్ని మరిన్ని రేషన్ దుకాణాలకు విస్తరించడం జరుగుతుందని, కావున డీలర్లు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్కియ, ఐ.ఏ.ఎస్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పి. వాణి, ఏఎస్ఓ లు, ఫ్రాంటియర్ సంస్థ ప్రతినిధులు, రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులు మరియు భాగస్వామ్య డీలర్లు పాల్గొన్నారు

# బూత్ స్థాయి నుంచి సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయటమే లక్ష్యం



**జగ్గయ్యపేట, జూలై 28: మనం న్యూస్ ః** భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యంగా కలసికట్టుగా కృషి చేద్దామని నేతలు పిలుపు ఇచ్చారు . మంగళవారం సాయంత్రం జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదికలో నియోజకవర్గ సంస్థాగత సమావేశం మరియు బిఎల్ఎ-2 కార్యశాల నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అడ్డూరు శ్రీరామ్ , జిల్లా ఇన్చార్జ్ నార్ల తానాజీ , బి ఎల్ ఎ ప్రోగ్రామ్ కన్వీనర్ షేక్ బాజీ ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయడం ద్వారానే భారతీయ జనతా పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. సమావేశంలో ప్రతి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం, ప్రతి ఓటరిని చేరుకోవడం, పార్టీ నిర్మాణాన్ని క్షేత్రస్థాయికి విస్తరించడం, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కీసర రాంబాబు (బి ఎల్ ఏ-1), మన్నే శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, శ్రీవాణి (బి ఎల్ ఏ-1), టోలి సభ్యులు, జగ్గయ్యపేట నియోజకవర్గ మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, బి ఎల్ ఎ-2 సభ్యులు, జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీజీఎస్‌ను సందర్శించిన రాజస్థాన్ ఐటీ బృందం

**అమరావతి,జూలై, 28,(మనం ప్రత్యేక ప్రతినిధి):** సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐటీ శాఖ ఉన్నతాధికారుల బృందం మంగళవారం సందర్శించింది. రాజస్థాన్ ప్రభుత్వరంగ సంస్థ రాజ్కాంప్ ఇన్ఫో సర్వీసెస్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ లక్ష్మీకాంత్ కటార, రాజస్థాన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్టుమెంట్కు చెందిన బ్రహ్మగుప్త సెంటర్ ఆఫ్ ఫ్రంటీయర్ టెక్నాలజీస్ సంస్థ నోడల్ ఆఫీసర్ రమేష్ దవాండ, డిప్యూటీ డైరెక్టర్ నితీష్ కుమార్ జంగడిల నేతృత్వంలో అధికారులతో కూడిన ప్రతినిధుల బృందం ఆర్టీజీఎస్ పనితీరును గురించి తెలుసుకోవడానికి వచ్చారు. ఈ బృందానికి ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ స్వాగతం పలికి ఆర్టీజీఎస్ పనితీరు గురించి పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఆర్టీజీఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డేటా డ్రివన్ గవర్నెన్స్ ఆశయాల గురించి, డేటాలేక్, దానిద్వారా ఒనగూరుతున్న ప్రయోజనాల గురించి పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వంలోని 40 శాఖల్లోని ఒకచోటకు తీసుకొచ్చి అతిపెద్ద డేటాలేక్ ను రూపొందించామన్నారు. కృత్రిమ మేథ ద్వారా ఈ డేటా ఆధారంగా పాలన మరింత సరళతరం చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పలు రకాల యూస్ కేసెస్ రూపొందించామని తెలిపారు. ఆర్టీజీస్ సీసీటీవీ360 ద్వారా శాంతిభద్రతలను పర్యవేక్షణలో పోలీసులకు ఆర్టీజీఎస్ సాంకేతిక సహకారాన్ని అందిస్తోందన్నారు. అవేర్ విభాగం ద్వారా వాతావరణ మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రకృతి విపత్తులను ముందుగానే పసిగట్టి ప్రాణ నష్టం, ఆస్తినష్టం వాటిల్లకుండా ముందస్తుగానే ఆయా ప్రాంతంలోని ప్రభుత్వ యంత్రాంగాన్ని, పౌరులను ముందస్తుగానే అప్రమత్తం చేసేలా ఈ వ్యవస్థ పనిచేస్తోందన్నారు. కేవలం వాతావరణం గురించి మాత్రమే కాకుండా, ఇప్పుడు ఈ విభాగం ద్వారా రైతులకు ఆగ్రో అడ్వైజరీ కూడా ఇస్తున్నామని, రాష్ట్రంలోని అన్ని జలాశయాల్లో నీటి నిల్వ పరిస్థితులను, ఆయా ప్రాంతాల్లో కురిసే వర్షాలు, నీటి లభ్యతలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీజీఎస్ పనితీరు అద్భుతంగా ఉందని, ఇతర రాష్ట్రాలకు ఈ వ్యవస్థ ఆదర్శప్రాయంగా ఉందని రాజస్థాన్ ప్రభుత్వ అధికారులు కొనియాడారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. శ్రీఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అటవీశాఖ అధికారి ఆధ్వర్యంలో'ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం' అనే కార్యక్రమం జరిగినది.

**గుంటూరు జూలై 28 (మనం న్యూస్ ప్రతినిధి)ః** గుంటూరు జిల్లా కోర్టు సముదాయము నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు జిల్లా, గుంటూరు వారి అధ్యర్యములో 'ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం' అనే కార్యక్రమం జరిగినది.దీని యొక్క ప్రధాన ఉద్దేశం గాలి, నీరు,నేల,అడవులు మరియు వన్యప్రాణుల వంటి సహజ వనరులను రక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం. ఈ కార్యక్రంలో యం.హిమశైలజ,జిల్లా అటవీశాఖాధికారి, గుంటూరు వారు ముఖ్య అతిథి గా హజరైనారు. వారు మాట్లాడుచు ప్రతి ఒక్కరూ భవిష్యత్ తరాల కోసం ప్రకృతి సంపదను పాడుచేయకుండా బాధ్యతాయుతంగా కాపాడుకోవాలని చెప్పారు, మరియు చెట్లు నరకడాన్ని ఆపడం, వన్యప్రాణులను రక్షించడం మరియు వనరులను వృథా చేయకుండా తెలివిగా వాడటం గురించి ప్రజల్లో అవగాహన పెంచుకోవాలని తెల్పినారు, మరియు అటవీ సంరక్షణ చట్టం, వన్యప్రాణి సంరక్షణ చట్టం మరియు ఏ ఎల్ ఎస్ ఏ చట్టం గురించి అవగాహన కల్పించినారు,ఈ కార్యక్రమంలో సయ్యద్ జియావుద్దీన్,సెక్రటరీ బి ఎల్ ఎస్ ఏ కం సివిల్ జడ్జి, (సీనియర్ డివిజన్), మరియు కే. కాళిదాసు, ప్యానల్ అడ్వకేట్, వారు పాల్గోని వారి యొక్క విలువైన సందేశాన్ని ఇచ్చారు.




# ఐటి హబ్‌లో భాగస్వామ్యం కావాలి



**గుంటూరు, జూలై 28 :( మనం న్యూస్ ప్రతినిధి)** గుంటూరు ఐటి హబ్ గా అభివద్ధి చెందుటకు నగరవాసులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు.జిల్లాను ఐటి హబ్ గా అభివద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కమర్షియల్ భవనాలు, కార్యాలయ స్థలాలు, భూములు ఉన్న యజమానులు జ్టిఇట/జ్టీజీఃజట్బ ృఇఃజౌర్.జీ వెబ్ సైట్ లో ఉచితంగా పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. ఆస్తులను విక్రయించేందుకు, అద్దెకు, లీజుకు ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంగళవరం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.





- పీఎం ఫసల్ బీమా యోజన కింద 100 శాతం నమోదు చేయాలి
- గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- వ్యవసాయ, పారిశ్రామిక, రిటైల్ రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు చొరవ చూపాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

# ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఏ ఒక్క రైతు నష్టపోకూడదు

(విజయవాడ,మనం బ్యూరో)ః ఎల్నినో ప్రభావాన్నిసమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ఏ ఒక్క రైతు కూడా పీఎం ఫసల్ బీమా యోజన (పియంఎఫ్బివై) పరిధికి వెలుపల ఉండకుండా 100 శాతం నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత శాఖల అధికారులను, బ్యాంకర్లను ఆదేశించారు. అలాగే గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, స్వయం ఉపాధి అవకాశాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. విజయవాడ కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సీ) సమావేశాలు నిర్వహించారు. సమావేశంలో కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల జారీ, పీఎం ఫసల్ బీమా యోజన నమోదు, మెప్మా, డీఆర్డీఏ రుణాల మంజూరు, ఏపీ టిడ్కో గృహాల నిర్మాణ పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎల్నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైందని, రానున్న మూడు నెలల్లో కూడా సాధారణ వర్షపాతం కంటే 35 నుంచి 40 శాతం వరకు లోటు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున రైతులకు ముందస్తు సూచనలు అందించి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి రైతు పీఎం ఫసల్ బీమా యోజన పరిధిలోకి వచ్చేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం, పీఎం ఫసల్ బీమా యోజన కింద ఈ నెల 31వ తేదీ వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, వరి పంటకు ఆగస్టు 15 వరకు అవకాశం ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి లోటు వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పశువులకు మేత కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మెప్మా, డీఆర్డీఏ ద్వారా సమర్పించిన డీపీఆర్ల ప్రకారం లబ్ధిదారులకు 100 శాతం రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. రుణాల మొత్తాన్ని తగ్గించడం వల్ల ప్రాజెక్టుల స్థాపనలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, రిటైల్ రంగాలకు అవసరమైన రుణాలను విస్తృతంగా అందించడంతో పాటు సీసీఆర్సీ కార్డు కలిగిన కౌలు రైతులకు కూడా రుణాల మంజూరును పెంచాలని కోరారు. గ్రామీణ మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక అవగాహన, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, రుణ వినియోగం, డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక ప్రణాళిక వంటి అంశాలపై విస్తృత స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను 100 శాతం సాధించినందుకు జిల్లా లీడ్ బ్యాంకు, అన్ని బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాలను అధిగమించాలని ఆకాంక్షించారు.సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి.వెంకటసుబ్బయ్య, డీసీసీ-డీఎల్ఆర్సీ కన్వీనర్ ఎం.వి.తిలక్, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ డైరెక్టర్ వి.అమరేశ్వర రెడ్డి , ఆర్బీఐ ఎల్డీఓ ఏ.రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డీఎంఎఫ్ విజయ్ కుమారి, డీఆర్డీఏ పీడీ ఏ.ఎన్.వి.నాంచార్రావు, మెప్మా పీడీ మురళీకృష్ణ ప్రసాద్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, బ్యాంకర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మినీ ల్యాబ్‌లు మీ చెంతకే..

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి..
- శాస్త్రీయ దృక్పథానికి సరైన ప్రోత్సాహం అందిస్తున్నాం
- ప్రయోగాల ద్వారా నైపుణ్యాల సాధనకు సైన్స్ కిట్ల పంపిణీ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

(విజయవాడ, జులై, 28,మనం బ్యూరో)ః ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, ప్రయోగాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ప్రయోగ కిట్లను అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం విజయవాడ అర్బన్ పరిధిలోని సీవీఆర్ మునిసిపల్ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి (ఆప్కాస్ట్) సౌజన్యంతో పాఠశాల విద్యాశాఖ, సమగ్రశిక్ష, లీప్, ఎస్సీఈఆర్టీ, జెనీ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 100 పాఠశాలలకు సైన్స్ జెనీ బాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లను ఉపయోగించడంపై సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా ప్రభుత్వం బడుల్లో మెగా పీటీఎం, గ్రీన్ పాస్పోర్టు, 100 రోజుల కార్యాచరణ వంటి వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. పాఠశాలల్లో ప్రయోగాత్మక విద్యను అందించేందుకు ల్యాబ్స్ అందుబాటులో ఉన్నాయని.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను భౌతిక రసాయన జీవశాస్త్రాల అంశాలపై ఆసక్తి,తో ఆవిష్కరణల దిశగా నడిపించేందుకు ఆప్కాస్ట్ సహకారంతో సైన్స్ కిట్లను అందజేయడం జరుగుతోందన్నారు. జెనీ సైన్స్ స్టార్టప్ ను రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) కూడా ప్రోత్సహించినట్లు తెలిపారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఆంధ్రాకు ఈ స్టార్టప్ రూపొందించిన సైన్స్ కిట్లు మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**స్టూడెంట్ సైంటిస్టులపై ప్రత్యేక దృష్టి:** డా. కె.శరత్ కుమార్, మెంబర్ సెక్రటరీ, ఆప్కాస్ట్మనచుట్టూ ఉన్న పరిసరాల్లో వివిధ అంశాలకు సంబంధించి ప్రశ్నలు వేయడం, వాటిని శాస్త్రీయ పద్ధతిలో పరీక్షించడం, స్వయంగా ప్రయోగాలు నిర్వహించడం ద్వారా విజ్ఞానాన్ని ఆర్జించి, ఆవిష్కరణల దిశగా వెళ్లేలా స్టూడెంట్ సైంటిస్టులపై ప్రత్యేక దృష్టిపెడుతున్నట్లు ఆప్కాస్ట్ సభ్య కార్యదర్శి డా. కె.శరత్ కుమార్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్ర పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో శాస్త్రసాంకేతిక మండలి సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. జెని బాక్స్ కిట్ల ద్వారా 40 రకాల ప్రయోగాలు చేసేందుకు వీలవుతుందని.. ఈ ప్రయోగాలు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రేకెత్తించి పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించి నూతన ఆవిష్కరణ దిశగా నడిపించేందుకు అవకాశం కల్పిస్తాయన్నారు. కార్యక్రమంలో భాగంగా నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ 2026 పోస్టర్లను ఆవిష్కరించారు. పదేళ్ల నుంచి 17 ఏళ్ల వయసుగల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ సందర్భంగా అతిథులు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్జేడీ జి.నాగమణి, డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్రశిక్ష ఏపీసీ ఆర్.రమేష్ బాబు, జెనీసైన్స్ వ్యవస్థాపకులు ప్రమోద్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

